# పాతనగరం అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



మెహిదీపట్నం కైలాస్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్, నాయకులు సంజయ్, యూసుఫ్, ఇక్బాల్, లక్ష్మీనారాయణ



అంబేద్కర్‌నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్రకృష్ణ , నాయకులు శేఖర్ రెడ్డి, తూంకుంట అరుణ్ కుమార్

చాంద్రాయణగుట్ట, నవంబర్ 15 : పాతనగరం అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, కారు గుర్తుకు ఓటు వేయాలని చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఉప్పుగూడ సాయిబాబానగర్, శివాజీనగర్ బస్తీల్లో ప్రచారం నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు నేడు కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూసేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ముఖ్యంగా మైనార్టీల్లోకూడా మార్పు వచ్చిందని, సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న తెలంగాణ సర్కార్ అధికారంలోకి వస్తేనే మనందరం బాగుంటామని నమ్ముతున్నారని స్పష్టం చేశారు. పాతనగరం అభివృద్ధికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేసింది ఏమీ లేదన్నారు. అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు ముప్పిడి శోభారెడ్డి, ఉప్పుగూడ, లలితాబాగ్ డివిజన్ల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, జమ్మిచెట్టు రాజు, రాంచంద్రం, బి.బాల్‌రాజు, నరేశ్ కుమార్ పాల్గొన్నారు.

### ప్రజలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు..

ప్రజలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదని యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి అన్నారు. బుధవారం గౌలిపుర డివిజన్ పరిధిలో సీనియర్ సిటిజన్స్ సీఎం.నర్సింహ రాజు, లక్ష్మీదేవి దంపతుల ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అంబికానగర్‌లో నివసించే తిరుపతి నర్సింగ్‌రావు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా సామ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్నాళ్లు పాతనగరంలో కర్ఫ్యూలు తప్ప అభివృద్ధి లేదన్నారు. బీజేపీతో కూడా ఒరిగింది ఏమిలేదని, మతం పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. ప్రస్తుతం ఇక్కడ బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గౌలిపుర డివిజన్ అధ్యక్షుడు సీఎం ప్రవీణ్‌రాజు, మాజీ అధ్యక్షుడు తిరుపతి శివకుమార్, సీనియర్ నాయకుడు బొడ్డు సాయిబాబా, సరిత, శివరాణి పాల్గొన్నారు.



నాయకులు తిరుపతి నర్సింగ్‌రావును కలిసిన యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

### బీఆర్ఎస్ నాయకుల ప్రచారం ముమ్మరం

మెహిదీపట్నం, నవంబర్ 15 : ఎన్నికల ప్రచారంలో నాంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్ దూసుకుపోతున్నారు. ప్రజలకు సీఎం కేసీఆర్ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్నారు. బుధవారం మెహిదీపట్నం, రెడ్‌హిల్స్ డివిజన్లలో ఆనంద్‌కుమార్ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. నాయకులు ప్రదీప్ కుమార్ గౌడ్, సి.సంజయ్, లక్ష్మీనారాయణ, యూసుఫ్, మహ్మద్ అహ్మద్ అలీ ప్రచారంలో పాల్గొన్నారు.

### లంగర్‌హౌస్‌లో మిత్రకృష్ణ ప్రచారం


ప్రజలకు ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు అందించామని కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. బుధవారం లంగర్‌హౌస్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణతో పాటు నాయకులు కె.సి.శేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి కృష్ణదాస్, నాయకులు తూంకుంట అరుణ్‌కుమార్, ఆరెళ్ల కృష్ణాయాదవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.



రెడ్‌హిల్స్ డివిజన్ చింతల్‌బస్తీలో మహిళను ఓటు అడుగుతున్న నాంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్



కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతారాంరెడ్డి సతీమణి శోభారెడ్డి



సాయిబాబానగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతారాంరెడ్డి



సీనియర్ సిటిజన్స్‌తో మాట్లాడుతున్న యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

## పోలింగ్ కేంద్రాల సందర్శన



ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంఘం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నారు. బుధవారం నాం పల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి, మెహిదీపట్నం ప్రాంతాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించారు. వివరాలను అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జనరల్ అబ్జర్వర్ ఇక్బాల్, పోలీస్ అబ్జర్వర్ రాహుల్ నయ్యర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో దక్షిణ పశ్చిమ మండలం డీసీపీ బాలస్వామి, ఆసిఫ్‌నగర్ ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. నాంపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థులతో జనరల్ అబ్జర్వర్ డాక్టర్ మహ్మద్ ఇక్బాల్ సమావేశం నిర్వహిస్తారని రిటర్నింగ్ అధికారి లావణ్య తెలిపారు. **- మెహిదీపట్నం, నవంబర్ 15**

## ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్‌కు అండ



బాక్రీని ఆశీర్వదిస్తున్న ఓటరు



ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్చిబజ్జీలను వేస్తున్న బహదూర్‌పుర బీఆర్ఎస్ అభ్యర్థి ఇనాయత్‌అలీ బాక్రీ

చార్మినార్, నవంబర్ 15 : ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌కు ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారని బహదూర్‌పుర బీఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్‌అలీ బాక్రీ తెలిపారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఇనాయత్‌అలీ బాక్రీ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి అవలంభించిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లో ప్రాచుర్యం పొందాయన్నారు. నియోజకవర్గంలో 3 లక్షలకు పైగా ఓటర్లుగా కొనసాగుతున్నారని తెలిపారు. అందులో అనేక కుటుంబాలు ప్రభుత్వం కొనసాగిస్తున్న పలు పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆనందకరమైన జీవితాలను పొందుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 4900 మంది షాదీ ముబారక్ పథకాలు,1200 మందికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు పొందినట్లు తెలిపారు. ఇతర ప్రభుత్వ పథకాలను పొందిన అనేక కుటుంబాలు బీఆర్ఎస్‌పై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. గతంలో కంటే మరింత మెరుగైన ప్రభుత్వ పాలనతో ప్రజలు సంతోషాలు వ్యక్తంచేస్తున్నారని ఇనాయత్ అలీ బాక్రీ తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టంకట్టనున్నారని, మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా ప్రజలు చూడాలని ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## ఎంఐఎం అభ్యర్థుల ప్రచారం..



కార్వాన్ నియోజకవర్గం టోలి చౌకి, నానల్‌నగర్, గోల్కొండ డివిజన్లలో బుధవారం ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను ఓట్లు వేయాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధిని అందించామని ఈ సందర్భంగా కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 15**



ప్రజలకు అభివృద్ధిని అందించామని, మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధిని కొనసాగిస్తామని నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ మాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం మల్లేపల్లి డివిజన్ ఆగాపుర, సీతారాంబాగ్ లో మాజిద్ హుస్సేన్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, జావిద్, ఎండీ.మూసా పాల్గొన్నారు.

**- మెహిదీపట్నం, నవంబర్ 15**